RNI-TELTEL/2017/72695

9 జూన్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :94

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో యువకుడు మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని ర బైరాగి గూడా గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఊదరి అనిల్ కుమార్ కందుకూరు మండలం రాచులూరు గ్రామానికి చెందిన ఊదరి అనిల్ కుమార్ లేమూర్ సబ్ స్టేషన్ లో తాత్కాలికంగా పనిచేస్తున్నాడు. గురువారం విధి నిర్వహణలో భాగంగా అనిల్ కుమార్ విద్యుత్ అధికారుల నుంచి (ఎల్ సీ) అనుమతి

వివరాలు 2లో..

## 23న పాట్నాలో విపక్ష నేతల సమావేశం

- కేసీఆర్ తో మాట్లాడలేదు.. మిగతా పార్టీల నాయకులంతా వస్తున్నారు: తేజస్వి యాదవ్
- 15 పార్టీల నేతలు వస్తున్నారన్న తేజస్వి
- కేసీఆర్ గురించి లేని స్పష్టత



వివరాలు 2లో..

## ఎలక్షన్ టైమ్ లో లీడర్ల పరేషాన్..
## 2వేల నోట్లు మార్పిడికి చిక్కులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎలక్షన్ టైంలో లీడర్లు ఫండ్స్ రెడీ చేసుకోవడం మామూలే. అయితే.. ఈసారి చాలామంది లీడర్లకు కొత్త చిక్కె వచ్చిపడిందని వారి సన్నిహితులు చెబుతున్నారు. ఈమధ్య 2 వేల నోట్లను ఆర్బీఐ వెనక్కి తీసుకోవడం వారికి పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతానికి నోట్లు చెల్లుబాటు

వివరాలు 2లో..

## మాగుంట రాఘవ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో ఈడీ పిటిషన్

- రాఘవకు మధ్యంతర బెయిల్ ఇచ్చిన ఢిల్లీ హైకోర్టు
- రాఘవ చూపిన కారణాలు సరైనవి కావన్న ఈడీ
- రేపు విచారించేందుకు అంగీకరించిన సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్

వివరాలు 2లో..



## స్వయంగా సూపర్ స్టార్ రజనీకాంతే చెప్పారు

- గతంలో రెడ్ టేప్ ప్రభుత్వం ఉంటే ఇప్పుడు రెట్ కార్పెట్ ప్రభుత్వం ఉందన్న కేటీఆర్
- నైపుణ్యం ఉంటే ఎక్కడైనా బతకవచ్చునని విద్యార్థులకు సూచన
- తొమ్మిదేళ్లలో ఏం సాధించామో చెప్పిన మంత్రి కేటీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో గతంలో రెడ్ టేప్ ప్రభుత్వం ఉంటే, ఇప్పుడు రెడ్ కార్పెట్ ప్రభుత్వం ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా మెట్టుగడ్డలోని గర్ల్స్ ఐటీఐలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కు కేటీఆర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మనుషులందరికీ దేవుడు

వివరాలు 2లో..

## సైఫ్ వేధింపుల కారణంగానే ప్రీతి ఆత్మహత్య

### ఛార్జిషీట్‌లో కీలక అంశాలు



- ప్రీతి ఆత్మహత్య కేసుకు సంబంధించి 970 పేజీల ఛార్జిషీట్
- విద్యార్థులు, అధ్యాపకుల స్టేట్ మెంట్ రికార్డ్ చేసిన పోలీసులు
- సైంటిఫిక్, టెక్నికల్, మెడికల్, ఫోరెన్సిక్ సహకారంతో ఆధారాలు సేకరించిన పోలీసులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేఎంసీ మెడికో ధారావత్ ప్రీతి (26) ఆత్మహత్య చేసుకున్న నెలల తర్వాత వరంగల్ పోలీసులు బుధవారం 970 పేజీల ఛార్జిషీట్ ను దాఖలు చేశారు. సీనియర్ విద్యార్థి మొహమ్మద్ సైఫ్ (27) వేధింపుల కారణంగా ప్రీతి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ మాట్లాడుతూ... తాము విద్యార్థులు, అధ్యాపకుల స్టేట్ మెంట్ ను రికార్డ్ చేశామని, ఇందులో సైఫ్ ఆమెను వేధించినట్లుగా స్పష్టంగా వెల్లడైందని తెలిపారు. ఫిబ్రవరి 22న ఇంజెక్షన్ తీసుకున్న ప్రీతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 26వ తేదీన కన్నుమూసింది. ఈ కేసుకు సంబంధించి స్థానిక న్యాయస్థానంలో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఇందులో ప్రీతికి సైఫ్ వేధింపుల వివరాలను పేర్కొన్నారు. ఆమె కమ్యూనిటిని పేర్కొంటూ కూడా సైఫ్ వేధించినట్లుగా పేర్కొన్నారు. విచారణలో భాగంగా 70 మంది స్టేట్ మెంట్ ను రికార్డ్ చేశారు. సైంటిఫిక్, టెక్నికల్, మెడికల్, ఫోరెన్సిక్ సహకారంతో పోలీసులు ఆధారాలను సేకరించారు. ప్రీతి, సైఫ్, ఇతర స్నేహితుల ఫోన్ డేటాను సేకరించినట్లు పోలీసులు చెప్పారు. సైఫ్ వేధింపుల కారణంగా ప్రీతి ఆత్మహత్య చేసుకున్నదని తేలినట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థుల వాట్సాప్ గ్రూప్ లోను ప్రీతిని వేధిస్తూ సైఫ్ షేర్ చేసినట్లు పోలీసులు చెప్పారు. ఈ అంశాన్ని ఫ్యాకల్టీ దృష్టికి కూడా ప్రీతి తీసుకు వెళ్లిందని తెలిపారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో పిళ్ళైకు నిరాశ..
## బెయిల్ పిటిషన్ తిరస్కరణ




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరుణ్ రామచంద్ర పిళ్ళై బెయిల్ పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. ఢిల్లీ లిక్కర్ స్కాం, మనీ ల్యాండరింగ్ కేసులో మార్చి 6వ తేదీన పిళ్ళై అరెస్ట్ అయిన విషయం తెలిసిందే.

వివరాలు 2లో..

## ఏం సాధించారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఏం సాధించారని తెలంగాణ దశాబ్ది ఉత్స వాలు నిర్వహిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ప్రపంచం గమనిస్తోంది




- విదేశాలకు వెళ్లినప్పుడు భారత్‌పై విమర్శలు రాహుల్ కు అలవాటేనన్న జైశంకర్
- దేశ అంతర్గత విషయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రస్తావించడం దేశప్రయోజనం కాదని హితవు
- రాహుల్ గాంధీ ఇటీవల అమెరికాలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన జైశంకర్

వివరాలు 2లో..

## తెలుగు రాష్ట్రాలకు 17 మెడికల్ కాలేజీలు...
## ఏపీకి 5, తెలంగాణకు 12

- దేశవ్యాప్తంగా 50 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం
- 2023-24 విద్యా సంవత్సరం నుండి ఒక్కో కాలేజీలో 150 సీట్లతో ప్రారంభం
- తెలుగు రాష్ట్రాల్లో కాలేజీలు ఎక్కడెక్కడ అంటే?




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశవ్యాప్తంగా 50 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాలకు 17 కాలేజీలు రానున్నాయి. ఇందులో తెలంగాణకు 12, ఆంధ్రప్రదేశ్ కు 5 కాలేజీలకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. 2023-24 విద్యా సంవత్సరం నుండి ఒక్కో కాలేజీలో 150 సీట్లతో ప్రారంభమవుతాయని కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ?

ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, రాజమహేంద్రవరం, విజయనగరం జిల్లాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయనున్నారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్ లో జాగలేదు..
## ఇంకో ఎయిర్ పోర్టు పాలమూరులోనే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు మంత్రి మల్లారెడ్డి. మంత్రి కేటీఆర్ ఇతర దేశాలకు వెళ్లి భారీగా పరిశ్రమలకు పెట్టుబడులు తీసుకొస్తున్నారని ప్రశంసించారు.

వివరాలు 2లో..

## నిత్యం సచివాలయానికి కేసీఆర్..
## ప్రగతిభవన్ లోనే కేటీఆర్ రివ్యూలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కొత్త సెక్రటేరియట్ కు తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రస్తుతానికైతే రెగ్యులర్ గానే వెళ్తున్నారు. దాదాపు మంత్రులందరూ కొత్త సెక్రటేరియట్ లోనే తమ శాఖ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సీఎం కేసీఆర్ సెక్రటేరియట్ కు వచ్చే సమయానికి.. పేషీల్లో ఉండేలా మంత్రులందరూ ప్లాన్ చేసుకుంటున్నారట. మంత్రి కేటీఆర్ మాత్రం సెక్రటేరియట్ కు వెళ్లడం లేదట. సెక్రటేరియట్ ఓపెన్ అయినప్పటి నుంచి ఒకటి,

వివరాలు 2లో..

# నిత్యం సచివాలయానికి కేసీఆర్.. ప్రగతిభవన్ లోనే కేటీఆర్ రివ్యూలు

- మొదటి పేజి తరువాయి

రెండు సార్లు మాత్రమే కేటీఆర్ అక్కడకు వెళ్లారట. తన శాఖ అధికారులను నేరుగా ప్రగతిభవన్ కే పిలిపించి... రివ్యూలు చేస్తున్నారట కేటీఆర్. సీఎం కేసీఆర్ పాత ఫార్మాట్ నే ఇప్పుడు కేటీఆర్ ఫాలో అవుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. పాత సెక్రటేరియట్ ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్ లోనే ఉండిపోయారు. కేబినెట్ సమావేశమైనా, రివ్యూలైనా...అన్నీ ప్రగతి భవన్ లోనే జరిగేవి. ఇప్పుడు కేసీఆర్ రూట్ లోనే ఆయన తనయుడు, మంత్రి కేటీఆర్ వెళ్తున్నారనే చర్చ నడుస్తోంది. కొత్త సెక్రటేరియట్ కు వెళ్లకుండా అన్నీ పనులను ప్రగతి భవన్ లో నిర్వహిస్తున్నారట. అధికార కార్యక్రమాలైనా, పార్టీ కార్యక్రమాలైనా ప్రగతి భవన్ లోనే అధికారులతో చర్చిస్తున్నారట కేటీఆర్. సీఎం కేసీఆర్ ప్రగతిభవన్ లో పాలనా వ్యవహారాలు నడిపించినప్పుడు.. కేటీఆర్ బంజారాహిల్స్ NBT నగర్ లోని పాత ఇంటిలోనే ఎక్కువగా ఉండేవారు. అక్కడి నుంచే అధికారిక కార్యక్రమాలు నడిపించేవారు. పార్టీ నేతలైనా పాత ఇంటిలోనే కేటీఆర్ ను కలిసేవారు. ఇప్పుడు సీన్ మారిపోయిందంట. ఇప్పుడు ఎక్కువగా ప్రగతిభవన్ లోనే కేటీఆర్ ఉంటున్నారట. ఆయనను కలవడానికి వచ్చే వాళ్లను ప్రగతిభవన్ కే పిలుపించుకుంటున్నారట. అధికారులైనా, పార్టీ లీడర్లైనా..ఇతర డెలిగేట్స్ ఎవరైనా సరే కేటీఆర్ ను కలవాలంటే ప్రగతి భవన్ కు వెళ్లాల్సిందేనంట. ఇప్పుడు పార్టీ నేతలకు ఓ క్లారిటీ వచ్చిందంట. సీఎం కేసీఆర్ ను కలవానుకునేవాళ్లు సెక్రటేరియట్ కు, కేటీఆర్ ను కలవాలనుకునేవాళ్లు ప్రగతిభవన్ కు వెళ్లాలని ఫిక్స్ అయ్యారట. సీఎం కేసీఆర్ సెక్రటేరియట్ కు వెళు ్తండడంతో.. కేటీఆర్ అనుచరులతో ప్రతిభవన్ కిటికిటలాడుతుందట.

# ఎలక్షన్ టైమ్ లో లీడర్ల పరేషాన్.. 2వేల నోట్లు మార్పిడికి చిక్కులు

- మొదటి పేజి తరువాయి

అవుతున్నా.. సెప్టెంబర్ లోపే మార్చుకోవాల్సి ఉండడమే వారికి బాధవుతుందని పలువురు నేతలు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్, డిసెంబర్ నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఇప్పటి నుంచే చాలామంది లీడర్లు డబ్బు రెడీ చేసిపెట్టుకుంటున్నారు. ఇంకా ముందే రెడీ అయిన లీడర్ల దగ్గర 2 వేల నోట్లు ఉన్నాయని తెలుస్తోంది. ఈసారి ఖర్చు భారీగానే ఉంటుంది. కాబట్టి.. ఈజీగా పంచడానికి వీలుగా 2 వేల నోట్లు రెడీ చేసుకున్నారు. సడెన్ గా విత్ డ్రా ప్రకటన రాగానే పలువురు లీడర్లు షాక్ తిన్నట్లు తెలుస్తోంది. నోట్లు మార్చుకుందామనుకున్నా 20 వేల లిమిట్ ఉండడంతో అంత ఈజీ కాదంటున్నారు. మనుషుల్ని పెట్టి మార్చుకుందామన్నా దానికీ ఎదురు ఖర్చు తప్పదని పరేషన్ అవుతున్నారు. లక్షల్లో ఉండే నోట్ల అయితే సెప్టెంబర్ లోపు ఎలాగోలా మార్చుకోవచ్చు. కోట్లు, వందల కోట్లలో ఉన్నవారికి మాత్రం టెన్షన్ తప్పట్లేదంటున్నారు. కొంతమంది ఇండస్ట్రీల వారి ద్వారా మార్చుకోవడానికి ట్రై చేసినట్లు చెబుతున్నారు. అయితే.. వారి దగ్గరా పెద్ద మొత్తంలోనే 2 వేల నోట్లు ఉండడంతో మా పరిస్థితీ అదేనని మొత్తుకుంటున్నారట. దీంతో 2 వేల నోట్లు పంచుదామనుకున్న నేతలకు కొత్త బుగులు పట్టుకుంది. ఒక రేంజ్ లీడర్లు పరిస్థితి ఇట్లా ఉంటే.. ఒక కీలక పార్టీ పరిస్థితి అంతకు మించి ఉందని ఆ పార్టీ నేతల్లోనే చర్చ జరుగుతోంది. బైపోల్స్ లో గెలుపు కోసం వందలకోట్లు కుమ్మరించిన ఆ పార్టీ ముఖ్య నేతలు ఈసారి ముందు జాగ్రత్తగా జిల్లాల వారీగా వారి సన్నిహితుల దగ్గర భారీ స్థాయిలోనే 2 వేల నోట్ల డంప్ లు ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. గ్రౌండ్ లో పరిస్థితి బాగలేకపోయినా పైసల డంప్ లున్నాయనే ధైర్యంతోనే మీటింగ్ లు, కార్యక్రమాలతో హడావుడి చేస్తున్నామని కొందరు లీడర్లు చెబుతున్నారు. ఇప్పుడు 2వేల నోట్లు వెనక్కి తీసుకోవడంతో ఇంత పెద్ద మొత్తాన్ని ఏం చేయాలన్న పరేషన్ లో పడ్డారంట.

కొంతమంది లీడర్లు వచ్చిన కాడికి మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. మరికొందరు పెద్ద మొత్తంలో కమీషన్లు ఇస్తామంటూ బ్రోకర్లతో మాట్లాడుకుంటున్నారు. మొత్తం మీద 2 వేల నోట్ల విత్ డ్రా దెబ్బకు ఈసారి ఎలక్షన్ లో పైసలు పంపిణీపై కొంత ఎఫెక్ట్ ఉంటుందంటున్నారు కొందరు లీడర్లు.

# స్వయంగా సూపర్ స్టార్ రజనీకాంతే చెప్పారు

- మొదటి పేజి తరువాయి

ఒకేలా తెలివితేటలు ఇచ్చాడన్నారు. గురుకుల స్కూల్స్ నుండి ఐఐఎం, ఐఐటీలలో విద్యార్థులు సీట్లు సాధిస్తున్నారన్నారు. కంపెనీల్లో ఉద్యోగాలను యువత అందిపుచ్చుకోవాలని సూచించారు. నైపుణ్యాలు అలవరుచుకుంటే ఉద్యోగాలు వాటంతట అవే వస్తాయన్నారు. నైపుణ్యం ఉంటే ఎక్కడైనా బతకవచ్చునన్నారు. నైపుణ్యం ఉన్నప్పటికీ చాలామంది విద్యార్థులు భయం కారణంగా ఆగిపోతున్నారన్నారు. విద్యార్థులను ప్రపంచంలో పోటీపడేలా తీర్చిదిద్దుతున్నామన్నారు.
తెలంగాణ గత తొమ్మిదేళ్లలో ఏం సాధించిందని కొంతమంది అడుగుతున్నారని, వ్యవసాయ ఉత్పత్తుల్లో అగ్రభాగాన ఉన్నామని, ఐటీ ఎగుమతులు రూ.2.40 లక్షల కోట్లకు చేరుకున్నాయని చెప్పారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయన్నారు. మూడు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగుల సంఖ్య ఇప్పుడు 9 లక్షలు దాటిందన్నారు. హైదరాబాద్ బాగా మారిపోయిందని తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్
అన్నారని గుర్తు చేశారు. కొత్త ప్రాంతాలకు వెళ్తే హైదరాబాద్ లో ఉన్నామా లేక న్యూయార్క్ లో ఉన్నామా అనే సందేహం కలుగుతోందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, నిరంతర విద్యుత్.. ఇవన్నీ తొమ్మిదేళ్లలో సాధించామన్నారు.౦౦

## ఎమ్మెల్సీ రేసులో దాసోజు శ్రవణ్.? కేసీఆర్ ఫైనల్ చేస్తాడా?

దాసోజు శ్రవణ్..ఒకప్పుడు కేసీఆర్ రైట్ హ్యాండ్. కొన్ని కారణాలతో వేరే పార్టీల్లో చేరినా..రీసెంట్ గా సొంత పార్టీలోకి తిరిగొచ్చారు. ఉద్యమం టైం లో సీఎం కేసిఆర్ తో శ్రవణ్ వెన్నంటి వున్నారు. పార్టీ థింక్ ట్యాంక్ గా ఉన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత టీఆర్ఎస్ వీడి కొన్నాళ్లు కాంగ్రెస్, కొన్ని నెలలు బీజేపీలో కొనసాగారు. మునుగోడు బైపోల్ అప్పుడు..టీఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు. ఇప్పటివరకు దాసోజు శ్రవణ్ కు పార్టీలో ఎలాంటి ఇవ్వలేదు. సీఎం కేసీఆర్ ను కలిసేందుకు వస్తున్న ఇతర రాష్ట్రాల లీడర్ల రాకపోకలకు సమన్వయం చేయడం, వాళ్లు వచ్చినప్పుడు దగ్గరుండి తీసుకురావడం లాంటి సందర్భాల్లో మాత్రమే శ్రవణ్ కనిపిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో కేసీఆర్ ప్రసంగాలకు స్క్రిప్ట్ ప్రిపరేషన్ లో సాయం చేస్తున్నట్లు కూడా పార్టీ నేతలు చెప్తున్నారు. ఇంతకీ శ్రవణ్ కు ఏం పోస్ట్ ఇవ్వబోతున్నారన్న చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. మొదటి నుంచీ ఖైరతాబాద్ పై శ్రవణ్ కు ఇంట్రస్ట్ ఉంది. గతంలో ఇక్కడ నుంచే కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రవణ్ పోటీ చేసి ఓడిపోయారు. ఖైరతాబాద్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఉన్నారు. లెటెస్ట్ ఎమ్మెల్సీ రేసులో శ్రవణ్ పేరు వినిపిస్తోంది. గవర్నర్ కోటాలో దాసోజుకు ఎమ్మెల్సీ ఇస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదన్న ప్రచారం పార్టీలో ఉంది. దీనిపై పెద్దల హామీ ఉందన్న చర్చ కూడా పార్టీ వర్గాల్లో



ఉంది.

పార్టీకి సేవల విషయంలో అప్పుడు, ఇప్పుడు శ్రవణ్ రోల్ ఏం మారలేదంటున్నారు కొందరు నేతలు. వాడుకోవడం సరే దానికి తగిన గౌరవం మాటేంటన్నదే చాలామంది లీడర్లలో ఉన్న ప్రశ్న. ఇట్ల
వెయిటింగ్ లో ఉన్నవాళ్లు, హామీలు తీసుకున్నోళ్లు పార్టీలో చాలామందే ఉన్నారంటున్నారు. సారు హామీల వెయిటింగ్ లిస్టులో ఎంత మంది ఉన్నా..సారు ఫైనల్ చేసే దాకా ఎవరికీ గ్యారంటీ లేదని పార్టీలో తలపండిన చాలామంది లీడర్లు చెబుతున్నమాట.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

- మొదటి పేజి తరువాయి

తీసుకొని విద్యుత్ స్తంభం పైకి ఎక్కి పనిచేస్తుండగా విద్యుత్ అధికారులు (ఎల్ సి) విద్యుత్ ఆన్ చేయడంతో కరెంటు స్తంభం పైన షాక్ తగిలింది. అనిల్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు తాత్కాలికంగా విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్నాడు.మృతుడికి వివాహమై 10 నెలలు అవుతుంది.అనిల్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.మృతదేహాన్ని పోస్ట్ మార్థం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# రైతు ఆత్మహత్యలపై వరంగల్ సీపీ వివాదాస్పద కామెంట్స్



**వరంగల్ :** రైతుల ఆత్మహత్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) ఏవీ రంగనాథ్ వివాదాస్పద కామెంట్స్ చేశారు. గ్రామాల్లో జరుగుతున్న ఆత్మహత్యలు రైతు బలవన్మరణాలు కాదని వ్యాఖ్యానించారు. గుండెపోటు, అనారోగ్యం, ఇతర కారణాలతో చనిపోయిన వారిని కూడా రైతు ఆత్మహత్యలగానే నమోదు చేస్తున్నారని చెప్పారు. గతంలో ఎవరైనా రైతు ఆత్మహత్య చేసుకుంటే లక్ష రూపాయల పరిహారం ఇచ్చేవారని, అందువల్ల రైతు ఆత్మహత్యగా కేసు నమోదు చేసేవాళ్లమన్నారు. ఇప్పుడు ఒక లక్ష స్థానంలో ఐదు లక్షల రైతుబంధు పథకం అమల్లోకి వచ్చిందని సీపీ రంగనాథ్ వ్యాఖ్యానించారు. రైతు ఎలా చనిపోయినా గతంలో మాదిరిగా రైతు ఆత్మహత్య అని వివరాలు పొందుపరచడం వల్లే.. ఈ సంఖ్య పెద్దగా కనబడుతోందని చెప్పారు. సీపీ రంగనాథ్ కామెంట్స్ రైతు సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు 17 మెడికల్ కాలేజీలు... ఏపీకి 5, తెలంగాణకు 12

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్రం విషయానికి వస్తే మేడ్చల్, వరంగల్, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, అసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికారాబాద్, జనగాం, హైదరాబాద్ లలో కొత్త కళాశాలల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో పిళ్లైకు నిరాశ.. బెయిల్ పిటిషన్ తిరస్కరణ

- మొదటి పేజి తరువాయి

తాను కవిత ప్రతినిధిని కాదని, లిక్కర్ పాలసీ రూపకల్పనతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ముడుపుల వ్యవహారాలు సహా పెట్టుబడుల అంశాలపై రౌస్ అవెన్యూ కోర్టు పిళ్ళై వాదనలను పరిగణలోకి తీసుకోలేదు. పిళ్లై బెయిల్ పిటిషన్ ను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వ్యతిరేకించింది. లిక్కర్ పాలసీ ద్వారా స్కామ్ జరిగిందని, అరుణ్ పిళ్ళై సౌత్ గ్రూప్ లో కీలక వ్యక్తి అని ఈడీ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ వ్యాపారంలో అరుణ్ పిళ్ళై కీలక పాత్ర పోషించారని, ఎమ్మెల్సీ కవిత ప్రతినిధిగా అరుణ్ పిళ్ళై వ్యవహరించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. అరుణ్ పిళ్ళై, బుచ్చిబాబు లిక్కర్ వ్యాపారంలో లాభాలతో భూములు కొన్నారని తెలిపింది. ఈడీ వాదనలను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుకుంది.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ప్రపంచం గమనిస్తోంది

విదేశాలకు వెళ్లిన సందర్భంలో భారత్‌పై విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి అలవాటేనని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ అంతర్గత విషయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రస్తావించడం దేశ ప్రయోజన హితం కాదన్నారు. అమెరికాలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను జైశంకర్ ప్రస్తావిస్తూ... ఆయన వ్యాఖ్యలను ప్రపంచం గమనిస్తోందన్నారు.

## మాగుంట రాఘవ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో ఈడీ పిటిషన్

:ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డికి ఢిల్లీ హైకోర్టు నిన్న రెండు వారాల మధ్యంతర బెయిల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. తన అమ్మమ్మ అనారోగ్యంతో ఉన్నందున బెయిల్ ఇవ్వాలంటూ ఆయన చేసుకున్న విన్నపం పట్ల హైకోర్టు సానుకూలంగా స్పందించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో రాఘవకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ ను సుప్రీంకోర్టులో ఈడీ సవాల్ చేసింది. మధ్యంతర బెయిల్ కు రాఘవ చూపిన కారణాలు సరైనవి కావని పిటిషన్ లో తెలిపింది. రాఘవ బెయిల్ అంశంపై రేపు విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ అంగీకరించింది.

## ఏం సాధించారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- మొదటి పేజి తరువాయి

ప్రశ్నించారు. రోళ్ల వాగులో 1 టీఎంసీ నీరు నిల్వ చేసే వరకు ఓటు అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. జగిత్యాల చక్కెర కర్మాగారం తెరిపించడం ప్రభుత్వ బాధ్యత కాదా అని ప్రశ్నించారు. చక్కెర కర్మాగారం తెర్పించకుండా మంత్రి కేటీఆర్ జగిత్యాలలో అడుగు పెట్టవద్దని హెచ్చరించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఈ కామెంట్స్ చేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.
రైతు బిడ్డగా, రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీ ఎందుకు చేయడం లేదంటూ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డిని ప్రశ్నించారు. జగిత్యాల జిల్లాలో చక్కెర కర్మాగారాన్ని తెరిపించడం మీ బాధ్యత కాదా అని మంత్రి కేటీఆర్ ను ప్రశ్నించారు. చక్కర కర్మాగారాన్ని తెరిపిస్తే తాము (కాంగ్రెస్) కూడా పాలాభిషేకం చేస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. చక్కర కర్మాగారాన్ని తెరిపించే వరకూ జగిత్యాలలో కేటీఆర్ అడుగుపెట్ట వద్దని హెచ్చరించారు.

## హైదరాబాద్ లో జాగలేదు.. ఇంకో ఎయిర్ పోర్టు పాలమూరులోనే

- మొదటి పేజి తరువాయి

మహబూబ్ నగర్ ఎస్జీడీ కార్నింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి పూజ కార్యక్రమంలో కేటీఆర్ తో కలిసి పాల్గొన్నారు మల్లారెడ్డి. అమెరికా తర్వాత కార్పొరేట్ ఆఫీసులకు హైదరాబాద్ హెడ్ క్వార్టర్ అని అన్నారు. కేటీఆర్ వల్లే రాష్ట్రానికి విదేశీ కంపెనీలు క్యూ కడుతున్నాయన్నారు. కమాండ్ కంట్రోలర్ ఆఫీసు అమెరికా, ఇంగ్లండ్ , సింగపూర్ తర్వాత హైదరాబాద్ లో నిర్మించామన్నారు. హైదరాబాద్ లో ఎయిర్ పోర్టుకు జాగలేదని రెండో ఎయిర్ పోర్టు పాలమూరులనే కట్టాల్సి వస్తదన్నారు.
9 ఏళ్ల క్రితం పాలమూరులో నీళ్లు , కరెంటు, రోడ్లు లేవనన్నారు మల్లారెడ్డి. కాంగ్రెస్ , బీజేపీలు చేసిందేమీలేదని వారికి ఓట్లడిగే హక్కు లేదన్నారు. తొమ్మిదేళ్లలోనే కేసీఆర్ తెలంగాణను సస్యశ్యామం చేశారన్నారు. దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు మల్లారెడ్డి

## 23న పాట్నాలో విపక్ష నేతల సమావేశం

- మొదటి పేజి తరువాయి

వచ్చే ఏడాది పార్లమెంటు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీని ఓడించేందుకు విపక్షాలు ఒక్కటయ్యేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ నెల 23న పాట్నాలో విపక్ష నేతలు సమావేశమవుతున్నారు. బీహార్ సీఎం, జేడీయూ నేత నితీశ్ కుమార్, బీహార్ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ లు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తేజస్వి యాదవ్ మాట్లాడుతూ, 15 పార్టీలకు చెందిన ప్రధాన నేతలు ఈ సమావేశానికి హాజరవుతున్నారని తెలిపారు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ విషయంలో మాత్రం ఆయన క్లారిటీ ఇవ్వలేదు. కేసీఆర్ తో మాట్లాడలేదని అన్నారు. 2024 ఎన్నికల విషయంలో బీజేపీ భయపడుతోందని చెప్పారు.
గత కొన్ని నెలలుగా నితీశ్ కుమార్, తేజస్వి యాదవ్ లు వివిధ రాష్ట్రాల్లో పర్యటించి విక్షాలను ఏకం చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేశారు. మరోవైపు జేడీయూ జాతీయ అధ్యక్షుడు లలన్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ... మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, హేమంత్ సొరేన్, ఉద్ధవ్ థాకరే, శరద్ పవార్, స్టాలిన్, కేజ్రీవాల్, డి.రాజా, సీతారామ్ ఏచూరి, దీపాంకర్ భట్టాచార్యలు సమావేశానికి హాజరవుతున్నారని వెల్లడించారు.

# తుర్కవాడగవ్ గ్రామపంచాయతీ లో పరిశుద్ధ లోపం



**శుభ తెలంగాణ:** దేశానికి పట్టుకొమ్మలు అయినా గ్రామాలలో అనేక సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే సామెత లాగా మారాయి. కంగ్టి మండల పరిధిలోని తుర్కవాడగవ్ గ్రామపంచాయతీ లో మురికి కాలువలు ఉన్నా లేనట్టుగానే మర్యాయి కాలువలు ఉన్న మొత్తం పిచ్చి మొక్కల తో నిండి పోయాయి.మురుగు నీరు రోడ్లపై, పారుతున్నాయి. ఈ రోడ్డు పైన ప్రయాణం చేయాలంటే బయపడుతున్నారు. ఊరిలో ఉన్న మురికి రోడ్డు పైన పరుతున్న ఉన్న మురికి కాల్వలు శుభ్రం చేయకపోవడంతో కాల్వలు లోపల పిచ్చి మొక్కలు తీయకుండా అలాగే వదిలేశారు. మురికి నీరు కాలువలో ఆగేలా ఉంది పోతుంది. దీని వలన దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది రాత్రి వేళల్లో ఇండ్లల్లోకి చొరబడుతున్నాయి.అభివృద్ధికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి లక్షల నిధులు మంజూరు చేసింది. వాటిని వినియోగించడంలో అధికారులు ఒక ప్రణాళిక సిద్ధం చేయలేకపోతున్నారు.వీటన్నింటికీ మూల కారణం గ్రామపంచాయతీ లోని కార్యదర్శి మరియు గ్రామ సర్పంచ్ గ్రామాలలో పర్యటించే తీరిక దొరకడం లేదు. గ్రామంలో కార్యదర్శి వీధుల గుండా పర్యటించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అడిగి తెలుసుకుని వచ్చిన నిధులను బట్టి పనులు చేపట్టాలి.అని గ్రామం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి.

## పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని 3 కోట్ల రూపాయలతో ట్రాఫిక్ "సిగ్నల్స్ ప్రారంభోత్సవం"



**శుభ తెలంగాణ:** నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్, సత్తెనపల్లి రోడ్ లో, ఆర్టీసీ బస్ స్టాండ్, పల్నాడు బస్టాండ్ పలు ప్రధాన రహదారులలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఈరోజు సాయంత్రం మల్లమ్మ సెంటర్లోని సిగ్నల్స్ ను నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.

# కేరళను తాకిన రుతుపవనాలు.. విస్తారంగా వర్షాలు.




**శుభ తెలంగాణ:** నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు కేరళ తీరాన్ని తాకాయి. వారం ఆలస్యం కేరళలోకి ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) గురువారం వెల్లడించింది.. అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపోర్జాయ్ తుఫాన్ రుతుపవనాలను ప్రభావితం చేస్తాయని, కేరళపై దీని ప్రభావం తక్కువగా ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగానే చెప్పారు. సాధారణంగా జూన్ 1న రుతుపవనాలు కేరళకు చేరాలి. అయితే ఈ ఏడాది మూడు రోజులు ఆలస్యంగా జూన్ 4న కేరళకు చేరుతాయని ముందుగా అంచనా వేసినప్పటికీ.. మొత్తంగా వారం రోజుల ఆలస్యం తరువాత ఇండియా మెయిన్ ల్యాండ్ లోకి ప్రవేశించాయి..

రుతుపవనాలు ఎంట్రీతో కేరళ తీరంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. అలప్పుజా, ఎర్నాకుళం ప్రాంతాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం లక్షద్వీప్, కేరళ ప్రాంతాలకు విస్తరించిన రుతుపవనాలు 48 గంటల్లో కేరళలోని అన్ని ప్రాంతాలకు, తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు విస్తరిస్తాయని ఐఎండీ పేర్కొంది. మరో వారం-10 రోజుల్లో తెలంగాణలోకి విస్తరించే అవకాశం ఉంది.



తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన క్రికెటర్ అంబటి రాయుడు.

# తెలంగాణ అవతరణ దశాబ్ది చెరువుల పండగ.





**శుభ తెలంగాణ:** తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలు పిట్లం తిమ్మనగర్ చిన్న కొడ ప్గల్ రాంపూర్ గౌరారం కుర్తి సిద్ధాపూర్ కిష్టాపూర్ అన్నారం మద్దెల్చేర్ బండపల్లి తదితర గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా చెరువుల పండగ నిర్వహించారు కట్టమైసమ్మకు నైవేద్యం సమర్పించి బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మరియు ర్యాలీగా వెళ్లి బోనాలతో చెరువు కట్టల పైన కూర్చొని భోజనాలు చేసి అంగరంగ వైభవంగా చెరువుల పండగను ఆయా గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చెరువులను కుంటలను పంట పొలాలకు నిరంధించే దిశగా చెరువుల పునరుద్ధరణ చేసి రెండు పంటలకు నిరంజే విధంగా రైతులకు పంటలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పుష్కలంగా నీరు అందించే విధంగా చెరువులను కూడిక తీయించి అధిక మోతాదులో నీరు ఆగే విధంగా చేసిన ఘనత మరియు నూతన తూములు చేయించి నిరంధించే దిశగా రైతులకు సాగునీటి ఇబ్బందు లేకుండా పంటలు బాగా పండించుకునే విధంగా సంవత్సరం పొడవునా నీరు నిలువ ఉండేవిధంగా చెరువులను పునరుద్ధరణ గావించిన తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ జొన్న విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మరియు ఎంపీపీ కవిత విజయ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు మరియు రాంపూర్ లో పిట్లం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాంపూర్ గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు, మరియు గౌరారంలో గౌరారం గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్ రాములు పంచాయతీ సెక్రెటరీ భారతి అంగన్వాడి టీచర్ మంగమ్మ ఆశ వర్కర్ భూలక్ష్మి పంచాయతీ వార్డ్ మెంబర్లు డి సాయిలు, ఎల్లయ్య ,మహేందర్, పోచయ్య, సత్తయ్య, శంకర్, గంగాధర్ ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం చేసిన "ప్రత్తిపాటి ఫౌండేషన్"



**శుభ తెలంగాణ :** ఇటీవల యాక్సిడెంట్ లో గాయాలపాలైన నిరుపేద కుటుంబానికి చెందిన చిలకలూరిపేట పట్టణంలోని 7వ వార్డు వాస్తవ్యులు, బి. కోటేశ్వరమ్మ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్న సంగతి ప్రత్తిపాటి దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ప్రత్తిపాటి, ప్రత్తిపాటి ఫౌండేషన్ తరపున , బి. కోటేశ్వరమ్మ కి మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయంగా 10,000/- వేల రూపాయలను 7వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకుల చేత అందజేయడం జరిగింది. ఆర్థిక సహాయం అందించిన ప్రత్తిపాటి ఫౌండేషన్ కు బాధితురాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు షేక్ బాజీ, పార్టీ నాయకులు గొట్టిపాటి బాబు, షేక్ జహంగీర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట నూతన తహాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన గంగాభవాని...



**శుభ తెలంగాణ:** బచ్చన్నపేట మండల తహశీల్దార్ గా గంగా భవాని గురువారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వినయలత బదిలీపై లింగాలఘనపూర్ వెళ్ళారు.ఆనంతరం తహాసిల్దార్ గంగాభవాని మాట్లాడుతూ.. మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధిలో నడిపిస్తానన్నారు.రైతుల భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఏవైనా సమష్యలు ఉంటే నేరుగా కార్యాలయంలో తమను కలవాలని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం చెరువులు అభివృద్ధికి పెద్ద పీట





**ఇబ్రహింపట్నం/యాచారం, శుభ తెలంగాణ:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యాచారం మండలంలోని చింతపట్ల గ్రామంలో లక్ష్మణ్ చెరువులో ఊరూరా చెరువు పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరైనారు అనంతరం మాట్లాడుతూ...రాష్ట్రం ఏర్పాటు చేసుకున్న తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుంది అని అన్నారు .అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని చెరువుల, కుంటల్లో పూడికలు తీయించి నీటి నిల్వలను పెంచడం ద్వారా నేడు మన చెరువుల్లోనే చేపలు పుష్కలంగా లభిస్తున్నాయని అన్నారు.2014కు ముందు అనగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు ఈ ప్రాంతములో పెద్ద ఎత్తున చెరువుల పునరుద్ధరణ పూడిక తీత పనులను చేపట్టలేదు. 2014 తర్వాత తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చిన్న నీటి వనరులైన చెరువులను పునరుద్ధరించడము మరియు పూడిక తీత పనులను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగినది. యాచారం మండలం లో 116 చెరువులు కలవు. అందులో మిషన్ కాకతీయ ఫేస్ -1లో 21 చెరువులు రూ. 174.86 లక్షల ఖర్చుతో, మిషన్ కాకతీయ ఫేస్ - 11 లో 19 చెరువులు రూ.197.22 లక్షల ఖర్చుతో, మిషన్ కాకతీయ ఫేస్ - %×××% లో 11 చెరువులు రూ.76.59 లక్షల ఖర్చుతో, మరియు మిషన్ కాకతీయ ఫేస్ - %×ు% లో 1 చెరువు రూ.7.48 లక్షల ఖర్చుతో, అనగా మొత్తం 52 చెరువులు రూ. 456.15 లక్షల ఖర్చుతో మరమ్మతు పనులు చేపట్టడం. జరిగింది దీని ద్వారా చెరువుల నీటి నిలువ సామర్థ్యం మరియు నియోజక వర్గం లోని గ్రామము లో భూగర్భ జలములు పెరిగినవి. 2014 ముందు సగటు భూగర్భ జలమట్టము 13.65 మీటర్లు. అయితే మిషన్ కాకతీయ చేపట్టిన తరువాత, మండల భూగర్భ జలమట్టం 7.59 మీటర్లకు పెరిగింది.తెలంగాణ ప్రభుత్వము ఏర్పడిన తర్వాత ఈ నియోజక వర్గ పరిధిలో యాచారం మండలంలో క్రొత్తగా (1) చెక్ డ్యాము నిర్మాణం రూ.2 కోట్లు 92 లక్షలు ఖర్చుతో చేపట్టడము. జరిగింది. దీని ద్వారా 5.03 %ఎమ్‌% నీటి నిల్వ సామర్థ్యము, 210 ఎకరాల ఆయకట్టుకు సాగు నీటి సరఫరా పెరిగింది. అలాగే లక్ష్మణ్ చెరువుకు కట్ట వెడల్పు కోసం 10 లక్షల రూపాయలు కేటాయిస్తానీ హామీ ఇచ్చారు. మత్స్యకారులకు చేపపిల్లలు, ప్రభుత్వం నుంచి అన్ని సహకారాలు అందిస్తామని తెలిపారు.చెరువు కట్ట దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదుపరి చెరువును పరిశీలించి చెరువు దగ్గర మహిళల తోటి బతుకమ్మ ఆడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య భాష,జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్,కాహితి వెంకటరెడ్డి,ఎమ్మార్వో సుచరిత, ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, గ్రామ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి, తక్కలపల్లి సర్పంచ్ జగదీష్, పిఎసిఎస్ డైరెక్టర్లు ప్రాచ్య భాష,మక్కపల్లి స్వరూప,నీటి పారుదల శాఖ డిఈ మంజుల,ఏఈ ఉమారాణి, రైతు సమన్వయ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు సింగారం వెంకటయ్య , పెద్దిపల్లి శ్రీశైలం గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిలకలూరిపేట మండల ఎంపీడీఓ గా కె.శ్రీనివాసరావు.



**శుభ తెలంగాణ:** చిలకలూరిపేట మండల ఎంపీడీవో గా గురువారం బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు. అనంతరం మండల పరిషత్ అధికారులు శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శు లు, పలువురు అధికారులు ఉన్నారు.

# రేపు చేప మందు పంపిణీ... ఏర్పాట్లు పూర్తి.



**శుభ తెలంగాణ:** మృగశిర కార్తె సందర్భంగా ఆస్తమా వ్యాధిగ్రస్తులకు బత్తిన కుటుంబం అందించే చేప ప్రసాదం పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

రేపు (శుక్రవారం) ఉదయం 7 గంటలకు చేప ప్రసాదం పంపిణి ప్రారంభిస్తారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం కోసం ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకుల కోసం 9, 10వ తేదీలు (రెండు రోజులు) ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్, జేబీఎస్, ఎంజీబీఎస్, ఈసీఐఎల్ ఎక్స్ రోడ్, శంషాబాద్ ఎయిర్ పోర్టు వంటి ప్రాంతాల నుంచి దాదాపు 50 బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 80 బస్సులు ఏర్పాటు చేశారు..

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉబ్బస వ్యాధిగ్రస్తులు ఇప్పటికే నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానానికి చేరుకున్నారు. గురువారం సాయంత్రం 6 గంటల నుంచి 10వ తేదీ అర్ధరాత్రి వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్.



**శుభ తెలంగాణ:** పల్నాడు జిల్లా పరిధిలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈరోజు ఉదయం తమ నివాసంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

# పర్యావరణ సమస్యను, మానవజాతి భవిష్యత్తును పరిరక్షించుకోవాలి...







**ఎల్బీనగర్ (శుభ తెలంగాణ):** ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారం పైన నేషనల్ సెమినార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం సెమినార్ హాల్లో నిర్వహించిన ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారం అనే అంశంపైన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన సెమినార్లో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ రిజిస్టర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు మాట్లాడుతూ పర్యావరణ సమస్యకు సరైన మానవజాతి భవిష్యత్తును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి వ్యక్తి తమ తమ కుటుంబంలో జరుపుకునే పుట్టినరోజు నాడు ఒక్కొక్క చెట్టు నాటాలని పిలుపునిచ్చారు. నేషనల్ సెమినార్ లో హాజరైన వారందరితో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. డాక్టర్ నవీన్ సౌద అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ సమాజంలో ప్లాస్టిక్ ని అనునిత్యం ఉపయోగిస్తున్నామని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని దానికి మన వంతు మనం కృషి చేయాలని తెలిపారు ఎన్ఎస్ఎస్ టీం ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సమస్త ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి, డాక్టర్ జి ఎన్ జగన్ వెంకటేశ్వర్లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. హయత్ నగర్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ జహీద బేగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నీ వాడకం తగ్గించాలని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత పంచుకోవాలన్నారు. కే కుమారి ప్లాస్టిక్ భూతం అనే వేషధారణతో అందరిని అలరించి అందరి మన్ననలు పొందింది హయత్నగర్ జిడిసి ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జ్యోస్నాప్రభ, కళాశాల సిబ్బంది, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ జహీద వాలంటీర్ కుమారి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులు, పర్యావరణవేత్తలు, సామాజికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించిన శ్రీ విద్య మిత్రమండలి.



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకటించిన పదవతరగతి పరీక్షలలో రాష్ట్ర స్ధాయిలో ప్రధమస్ధానం సాధించిన మర్రి జాహ్నవి (బాపట్ల) రూ 10000/- రూపాయలు, చిలకలూరిపేటనియోజకవర్గ స్ధాయి లో ప్రధమ స్ధానం పొందిన షణ్ముఖ అమ్మాజికి 10000/- రూపాయలు అలాగే చిలకలూరిపేట మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో మొదటి స్ధానం పొందిన 17 మంది విద్యార్ధులకు 5000/- రూపాయలు చొప్పున నగదు బహుమతిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ విద్య మిత్రమండలి అధ్యక్షురాలు మర్రి లలిత, మండలిసభ్యులు క్రిష్ణకుమారి, విజయకుమారి, ఉష, నాగలక్ష్మి, పూర్ణకుమారి, శేషమ్మ, రజిని, రాజేశ్వరి, కుమారి, ప్రభావతి, బొప్పూడి హైస్కూల్ హెచ్ యం వెంకటేశ్వరరావు, పసుమర్రు ఇన్చార్జ్ హెచ్ ఎం యాసిన్, కోటిసుబ్బారావు, నాగసంజీవరావు, క్రిష్ణమూర్తి, విద్యార్ధుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దశాబ్ది చెరువుల పండగ..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలు పిట్లం తిమ్మనగర్ చిన్న కొడ ప్గల్ రాంపూర్ గౌరారం కుర్తి సిద్ధాపూర్ కిష్టాపూర్ అన్నారం మద్దెల్చేర్ బండపల్లి తదితర గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా చెరువుల పండగ నిర్వహించారు కట్టమైసమ్మకు నైవేద్యం సమర్పించి బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మరియు ర్యాలీగా వెళ్లి బోనాలతో చెరువు కట్టల పైన కూర్చొని భోజనాలు చేసి అంగరంగ వైభవంగా చెరువుల పండగను ఆయా గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చెరువులను కుంటలను పంట పొలాలకు నిరంధించే దిశగా చెరువుల పునరుద్ధరణ చేసి రెండు పంటలకు నిరంజే విధంగా రైతులకు పంటలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పుష్కలంగా నీరు అందించే విధంగా చెరువులను కూడిక తీయించి అధిక మోతాదులో నీరు ఆగే విధంగా చేసిన ఘనత మరియు నూతన తూములు చేయించి నిరంధించే దిశగా రైతులకు సాగునీటి ఇబ్బందు లేకుండా పంటలు బాగా పండించుకునే విధంగా సంవత్సరం పొడవునా నీరు నిలువ ఉండేవిధంగా చెరువులను పునరుద్ధరణ గావించిన తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ జొన్న విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మరియు ఎంపీపీ కవిత విజయ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు మరియు రాంపూర్ లో పిట్లం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాంపూర్ గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు, మరియు గౌరారంలో గౌరారం గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్ రాములు పంచాయతీ సెక్రెటరీ భారతి అంగన్వాడి టీచర్ మంగమ్మ ఆశ వర్కర్ భూలక్ష్మి పంచాయతీ వార్డ్ మెంబర్లు డి సాయిలు, ఎల్లయ్య ,మహేందర్, పోచయ్య, సత్తయ్య, శంకర్, గంగాధర్ ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరూరా చెరువు పండగ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరూరా చెరువు పండుగ ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు హనుమాన్ గుడి వద్ద నుండి కొత్త చేరువు వరకు బోనాలు,పోతురాజులు(బండల్ల నర్సింలు,మంగలి రాజు),బతుకమ్మలతో గ్రామం నడిబొడ్డు నుండి ఆటపాటలతో బయలుదేరి చెరువుగట్టుకు చేరి గ్రామ ప్రజలందరూ కలిసి కట్టమైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి గ్రామంలో పాడి పశువులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతున్నలు సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు చేశారు.పూజా కార్యక్రమాలు చేసినా అనంతరం బతుకమ్మలు గంగమ్మ కి సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెగరి గంగమ్మ విష్ణయ్య,ఎంపిడిఓ మధులత ఉపసర్పంచ్ దుర్గా రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్,గ్రామ తెరాసా అధ్యక్షులు రాజు,గంగారాం గౌడ్,శ్రీశైలం,గ్రామ యువకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఆదిపరాశక్తి క్షేత్ర పీఠాధిపతులు

- శ్రీశ్రీ నిత్య విద్యానంద భారతి స్వామి వారి ఆధ్వర్యంలో ఆదిపరాశక్తి దేవాలయ శ్రీ గండి పోచమ్మ అమ్మవారి వార్షికోత్సవాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జూన్ 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో శ్రీ గండి పోచమ్మ అమ్మవారి దేవాలయంలో చండీయాగ సహిత కుంబాభిషేకం మహొత్సవాలు నిర్వహించబడతాయని నిత్యవిద్యానంద భారతి స్వామి మీడియాకి తెలిపారు.

ఈ సందర్భంగా నిత్యావిద్యానంద స్వామి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన స్థిర వారం అమ్మవారి కలశ స్థాపనతో ప్రారంభం 11వ తేదీన ఉదయం 7:30 నిమిషాల నుండి అమ్మవారికి విశేష అర్చనలు, హరిద్ర, కుంకుమ, అభిషేకములు జరుపబడును. 12వ తేదీన నవమి సందర్భంగా ఉదయం 7:30 నిమిషాల నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యహావచనం, పంచాంగ వ్యాప్రాశన, గోపూజ, యాగశాల ప్రవేశం, ఋత్విశ్వరుణ, అంకురారోపణ, అఖండ దీపారాధన, మంట పారాధనలు, సాయంత్రం 4 గం నుండి అగ్ని ప్రతిష్టాపన మూల మంత్ర హెూమములు, అవాహిత దేవత హోవ నములు, శ్రీ లక్ష్మి గణపతి హెూమం నీరాజన మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీ చక్ర అర్చనలు, మరియు కుంకుమ పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు వితరణ జరుగుతుందనీ తెలిపారు.

13వ తేదీన మంగళవారం దశమి సందర్భముగా ఉదయం 7గం నుండి వినాయక పూజ, గోపూజ, మంటప పున పూజలు, శ్రీ దుర్గా శ్రీ మహాలక్ష్మి మహా సుదర్శన హావనములు సాయంత్రం 4గం నుండి చండీ సప్తశతి హెూమము నీరాజన మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీ చక్ర అర్చనలు, మరియు కుంకుమ పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు వితరణ జరుగుతుందన్నారు.

14వ తేదీన బుధవారం ఏకాదశి సందర్భంగా ఉదయం 7:30 నిమిషాల నుండి గణపతి పూజ, గోపూజ, శ్రీ గండి పోచమ్మ అమ్మవారికి 11 రకాల ద్రవ్యాలతో అభిషేకం, కుంబాభిషేకము, మహా పూర్ణహుతి నీరాజన మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీ చక్ర అర్చనలు, మరియు కుంకుమ పూజలు, నిర్వహించి తీర్థప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అనంతరం భక్త మహాశయులు అమ్మవారి సారె రవిక, గాజులు, పసుపు, కుంకుమ ఇవ్వబడతాయని తెలిపారు. కావున భక్త మహాశయులందరూ ఈ పూజా కార్యక్రమంలో విధిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కరుణ కటాక్షలు పొందగలరని తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి ఉపాధ్యక్షులుగొడుగు శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నిచింతపల్లి మండలంలో జరిగిన కడారి శ్రీకాంత్ యాదవ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ మహిళా అధ్యక్షురాలు గొడుగు శ్వేత దంపతులు పాల్గొన్నారు

## " ఆకలికి రాజకీయం తెలియదు ముఖ్యమంత్రి " - "పేదవాడి ఆకలి తీర్చేందుకే చిలకలూరిపేటలో నిర్విరామంగా ప్రత్తిపాటి ఫౌండేషన్" ద్వారా 'అన్న క్యాంటీన్' సేవలు.



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత భోజన వసతి కల్పించారు. గడియార స్తంభం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కు నిరుపేదల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అన్న క్యాంటీన్ వద్ద నిత్యం వందల మంది నిరుపేదలు, పట్టణానికి వలస వచ్చిన కార్మికులు భోజనాలు చేస్తున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా రుచికరమైన భోజనాలు అందిస్తున్నారు. ఈరోజు 'అన్న క్యాంటీన్'లో వెజ్ బిర్యానీ, కుర్మ, పెరుగన్నం పంపిణీ చేశారు. 10వ రోజు 440 మందికి భోజన వసతి కల్పించారు. పేదల ఆకలి తీరుస్తోన్న అన్న క్యాంటీన్... స్థానికుల మన్ననలు పొందుతోంది. పేదోడికి పట్టెడన్నం పెడుతున్న ప్రత్తిపాటిని చిలకలూరిపేట పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ సెల్ పద్మశాలి రాష్ట్ర కార్యదర్శి దామర్ల మనోహర్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు గత టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీలను ఏర్పాటు చేసిందని, కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీలను మూసివేసిందని, పేదవాళ్ల కడుపుమీద కొట్టడం భావ్యం కాదని, "ఆకలికి రాజకీయం తెలియదన్న విషయం ముఖ్యమంత్రి తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మస్తాన్ వలి (కె.బి.రోడ్డు), అద్దంకి ఉదయ్ శంకర్ సింగ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, షేక్ కరీమ్, తదితరులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## చిలకలూరిపేట నియోజకవర్గంలో పలు శుభ కార్యములలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చిలకలూరిపేట పట్టణం, మెడికల్ క్లబ్ నందు దార్ల సత్యం కుమారుని వివాహమునకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి, చిలకలూరిపేట పట్టణం, రజక కమ్యూనిటీ హాల్ నందు పొదిలి కాసయ్య కుమార్తె నిచ్చాయతాంబూలాల కార్యక్రమానికి విచ్చేసి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, గణపవరం గ్రామానికి చెందిన కావూరి సాంబశివరావు కుమారుని నిశ్చయ తాంబూలాల కార్యక్రమానికి విచ్చేసి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, అనంతరం జాలాది గ్రామానికి చెందిన జరుగుల సాంబశివరావు మనమడు, మనవరాలి నూతన వస్త్ర ఫంక్షన్ కు విచ్చేసి ఆ చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. చిలకలూరిపేట పట్టణం, యేసుక్రీస్తు దివ్య శాంతి నిలయం నందు నాగళ్ల రాంబాబు(లేటు) గారి కుమారుని వివాహమునకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, యడ్లపాడు మండలం అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు,10వ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రమణ, గట్టినేని రమేష్, రమణ పలువురు కార్యకర్తలు విచ్చేయటం జరిగింది.

## రూత్ డైక్మెన్ కాలనీ లో మంచి నీటి సమస్యలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చిలకలూరిపేట పట్టణం 11వ వార్డు రూత్ డైక్మెన్ కాలనీ నందు గురువారం మంచి నీటి సమస్యలను పరిశీలించి అందుకు కారణమైన బాలాజీ థియేటర్ రోడ్ లోని పైపులైను లీకులను చేయించి నీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.గోవిందరావు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణం లోని అన్ని వార్డుల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ రమణ, ఏఈ జ్యోతి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com